
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ సూర్యాష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ సూర్యాష్టకమ్ - భావార్థముతో.

01. ఆదిదేవనమస్తుభ్యం ప్రసీద మమభాస్కర
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోఽస్తుతే ॥

ఆదిదేవుడైన సూర్యభగవానునికి నమస్కారము. ఉదయ భానుడు నన్ను కరుణించుగాక! దినాధిపతికి నమస్కారం. ప్రకాశ స్వరూపునకు నమస్కారం.

ఆది దేవుడవై పగటిని సృజించి వెలుగును ప్రసాదించిన నీకు ప్రణమిల్లు తున్నాను.

02. సప్తాశ్వరథమారూ(డం)ఢం ప్రచండం కశ్యపాత్మజం
శ్వేతపద్మధరం దేవం తంసూర్యం ప్రణమామ్యహమ్॥

ఏడు గుఱ్ఱములు గల రథమును అధిష్ఠించినవాడు, తీవ్రమైన తేజస్సు కలవాడు, కశ్యప మహర్షి కుమారుడు, తెల్లని పద్మమును ధరించినవాడు అగు సూర్యభగవానునకు ప్రణమిల్లుచున్నాను.

ఏడు గుర్రములతో కూడిన రథముపై, ప్రకాశముతో, చేత పద్మమును ధరించిన కశ్యప పుత్రుడవైన నీకు నమస్కరిస్తున్నాను.

03. లోహితం రథమారూఢం సర్వలోకపితామహం
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

ఎఱ్ఱని రథము పై సంచరించెడివాడును. సర్వలోకములకు సృష్టికర్తయు, సర్వ పాపములను నశింపజేయు నట్టి సూర్య భగవానునకు ప్రణమిల్లుచున్నాను.

ఎర్రని రంగు కల రథముపై ఆసీనుడవై, సకల విశ్వమునకు తండ్రివై, సకల పాపములను హరించునట్టి శ్రీ సూర్య దేవునకు నమస్కరిస్తున్నాను.

04. త్రైగుణ్యంచ మహాశూరం బ్రహ్మవిష్ణుమహేశ్వరం
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

సత్త్వ, స్తమో, రజో గుణములు దాల్చినవాడు, మహాశూరుడు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపుడు, సర్వ పాపములను నశింపజేయు నట్టి సూర్య భగవానునకు ప్రణమిల్లు చున్నాను.

సత్వ రజః తమో గుణములతో, బ్రహ్మ విష్ణు పరమేశ్వరులకు ప్రతిరూపమై అన్ని పాపములను తొలగించే శ్రీ సూర్య నారాయణునికి నమస్కరిస్తున్నాను.

05. బృంహితం తేజసాం పుంజం వాయు రాకాశ మేవచ
ప్రభుంచ(ప్రియంచ) సర్వలోకానాం తంసూర్యం
ప్రణమామ్యహమ్॥

దేదీప్యమానముగ ప్రకాశించువాడు, వాయు స్వరూపుడు, ఆకాశ స్వరూపుడు, సర్వ లోకములకు ప్రభువు అగు సూర్య భగవానునకు ప్రణమిల్లుచున్నాను.

విశ్వమంతటా నిండి, ప్రకాశవంతుడైన శ్రీ సూర్య నారాయణ మూర్తికి నమస్కరిస్తున్నాను.

06. బంధూక పుష్పసంకాశం హారకుండల భూషితం
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

మంకెన పూవువలె ఎఱ్ఱని వన్నెగలవాడు, హారములను, కుండలములను ధరించెడివాడు, ఒకే చక్రము గల రథముపై పయనించెడివాడు అగు సూర్య భగవానునకు ప్రణమిల్లు చున్నాను.

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute

బంధూక పుష్పము వలె ఎర్రని రంగుతో ప్రకాశిస్తూ, గళములో మాలను, కర్ణాభరణములను, హస్తమున చక్రమును ధరించిన సూర్య దేవునకు నమస్కరిస్తున్నాను.

07. తంసూర్యం లోకకర్తారం(జగత్కర్తారం) మహాతేజః ప్రదీపనం
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

జగత్సృష్టికి కారణమైనవాడు, దివ్య తేజస్సుచే ప్రకాశించు చుండెడివాడు, సర్వ పాపపములను నశింపజేయు నట్టి సూర్య భగవానునకు ప్రణమిల్లు చున్నాను.

అన్ని లోకములను నిర్వహించువాడవై, సకల పాపహరుడవైన శ్రీ సూర్య నారాయణునకు నమస్కరిస్తున్నాను.

08. తంసూర్యం జగతాం నాథం జ్ఞాన (ప్రాకాశ్య)విజ్ఞాన మోక్షదం(మం)
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

సమస్త జగత్తునకు ప్రభువు, జ్ఞానము, విజ్ఞానము, మోక్షము నొసగువాడు, సర్వ పాపములను నశింపజేయు నట్టి సూర్య భగవానునకు ప్రణమిల్లు చున్నాను.

జగన్నాథుడై తన ప్రచండ కిరణములచే ముక్తిని ప్రసాదించే శ్రీ సూర్య నారాయణ మూర్తికి నమస్కరిస్తున్నాను.

ఫలశ్రుతి:

09. సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనం
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్భవేత్

ఈ సూర్యాష్టకం ప్రతిదినం పఠించిన వారికి గ్రహ పీడలు నశించును. పుత్రులు లేని వారికి పుత్రులు కలుగుదురు, దరిద్రులు ధనవంతులగుదురు.

సూర్యాష్టకాన్ని నిత్యం పఠించినవారికి గ్రహబాధలు తొలగిపోయి, పుత్ర సంతతి లేని వారికి పుత్రులు కలగడమే కాక, దరిద్రులు దనవంతులవుతారు.

10. ఆమిషం మధుపానంచయః కరోతి రవేర్దినే
సప్తజన్మ భవే ద్రోగ(గి) జన్మ జన్మ దరిద్రతా
స్త్రీతైల మధుమాంసాని యే త్యజంతి రవే ర్దినే
న వ్యాధి శోకదారిద్రయం సూర్యలోకం ప్ర(చ)గచ్ఛతి.

ఆదివారమునాడు మద్యం సేవించినవారు రాబోయే ఏడు జన్మలలో దరిద్రులుగా జన్మిస్తారు. ఆదివారమునాడు స్త్రీ సంపర్కం, నూనెతో స్నానం, మధు మాంసములను త్యజించిన వారిని వ్యాధులు, శోకము, దరిద్రము జన్మ జన్మలకు దరిచేరవు.

// ఇతి శివ ప్రోక్తం శ్రీ సూర్య అష్టకమ్ సంపూర్ణమ్ //

– – –

--- ఓం శాంతి శాంతి శాంతి హీ ---

– – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

